తెలుగు శాఖ
సెయింట్ జోసఫ్స్ డిగ్రీ కళాశాల
సుంకేసుల రోడ్డు, కర్నూలు - 518004.
(www.sjcknl.edu.in)
(Affiliated to Rayalaseema University, Kurnool, A.P.)

# తెలుగుభాషా దినోత్సవ కార్యక్రమము -2024

**తెలుగుభాషా దినోత్సవము:** గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు సాహిత్యాన్ని ప్రజల నిత్య వ్యవహారంలోని వాడుక భాషలోనికి తీసుకురావటానికి వ్యావహారిక భాషా ఉద్యమమును చేపట్టిన మహనీయుడు ,సంఘసంస్కర్త,బహుభాషావేత్త,గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారు. ఏ కొద్ది మంది పండితులకు మాత్రమే పరిమితమైన తెలుగు సాహిత్యాన్ని వ్యావహారిక భాషా ఉద్యమము ద్వారా సామాన్యుని చెంతకు చేర్చిన గిడుగు వెంకట రామమూర్తి గారి భాషా సేవకు గుర్తింపుగా ఆయన జన్మదినమైన ఆగష్టు 29ని తెలుగుభాషా దినోత్సవముగా జరుపుకుంటున్నాము.

**ఉద్దేశ్యము:** సెయింట్ జోసెఫ్స్ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యములో – కళాశాల విద్యార్థులకు తెలుగు భాష గొప్పదనమును, గిడుగు వెంకట రామమూర్తి గారి వ్యావహారిక భాషా ఉద్యమమును గురించి, తెలుగుభాషా దినోత్సవము గురించి వివరించే ఉద్దేశముతో 2024 ఆగష్టు 29 గురువారము తెలుగు భాషా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాము.

**కార్యక్రమ నిర్వాహణ:** ఈకార్యక్రమానికి కళాశాల తెలుగుశాఖ అధ్యక్షులు ఎన్.వై.స్వామి గారు అధ్యక్షత వహించగా కళాశాల తెలుగు అధ్యాపకురాలు సి.విద్యుల్లత గారు తెలుగుభాష గొప్పదనాన్ని, తెలుగుభాషా దినోత్సవ విశిష్ఠతను గురించి మరియు గిడుగు వెంకట రామమూర్తి గారి వ్యావహారిక భాషా ఉధ్యమాన్ని గిరించి తన ఉపన్యాసము ద్వారా వివరించారు. తెలుగుభాషా దినోత్సవము సంధర్భంగా నిర్వహించిన ఏకాపాత్రాభినయము పోటీల విజేతలకు బహుమతులను ప్రధానము చేశాము. విద్యార్థులచే కొన్ని సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాము. ఈకార్యక్రమములో మొదటి సంవత్సరము కంప్యూటరు మరియు స్టాటిస్టిక్స్ విద్యార్థులు 75 మంది ఆసక్తిగా పాల్గొన్నారు. కళాశాల తెలుగు ఆద్యాపకురాలు డి. శారదగారి వందన సమర్పణతో కార్యక్రమము ముగిసినది.

**కార్యక్రమ ప్రయోజనాలు :**

1. విద్యార్థినులు తెలుగుభాషా దినోత్సవ విశిష్ఠతను తెలుసుకున్నారు.
2. గిడుగురామమూర్తి పంతులుగారి భాషాసేవను తెలుకున్నారు.
3. గ్రాంధిక భాషలోని కఠినత్వాన్ని వాడుకభాషలోని సరలతను తెలుసుకున్నారు.
4. తెలుగుభాష విశిష్ఠతను గురించి తెలుసుకున్నారు.

## కార్యక్రమానికి సంబంధించిన చిత్రాలు







GPS Map Camera
Kurnool,AP,India
Lat 15.843053, Long 78.034241
08/29/2024 12:35 PM GMT+05:30
Note : Captured by GPS Map Camera


సెయింట్ జోసఫ్స్ డిగ్రీ కళాశాల
నన్నయ్య
GPS Map Camera
Kurnool,AP,India
Lat 15.843053, Long 78.034241
08/29/2024 12:51 PM GMT+05:30
Note : Captured by GPS Map Camera


GPS Map Camera
Kurnool,AP,India
Lat 15.842816, Long 78.034351
08/29/2024 12:28 PM GMT+05:30
Note : Captured by GPS Map Camera


GPS Map Camera
Kurnool,AP,India
Lat 15.843053, Long 78.034241
08/29/2024 12:27 PM GMT+05:30
Note : Captured by GPS Map Camera